జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 24,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి :** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమిడిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని, సరిపోను గన్ని బ్యాగులు ఉన్నాయా అని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పుడు తేమశాతాన్ని చూస్తున్నారా, కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేశారని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మీటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం



### రజతోత్సవ సభకు తరలిరండి ప్రజలకు కేటీఆర్ పిలుపు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో చింతలపల్లి వద్ద ఈనెల 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి ఆ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు ఇచ్చారు.. ఎల్కతుర్తి దగ్గర జరుగుతున్న బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు సభ ప్రాంగణంలోనే ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ కి ఒక విశిష్టత ఉందన్నారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు రెండు మాత్రమే ఉన్నాయని వాటిలో ఒకటి బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు తెలంగాణ ప్రజల గొంతుగా పార్టీ పేరు తెచ్చుకుంది బి ఆర్ ఎస్ అన్నారు. ప్రజలు ఏ బాధ్యత ఇచ్చిన దాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తున్న పార్టీ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా ఉద్యమ జిల్లాలో 1250 ఎకరాల ఏర్పాట్లు పరిశీలించామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూల నుంచి వచ్చే ఏ ఒక్కొక్కరికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాము 40 వేల వాహనాలు దూరం పెట్టి నడుచుకుంట రాకుండా సభ వేదిక దగ్గరనే పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. నాలుగు ఏరియాలో పార్కింగ్ సౌకర్యాలు ఉంటాయన్నారు వేసవి తీవ్రతలు దృష్టిలో పెట్టుకొని మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 100 వైద్య బృందాలు అందుబాటులో ఉంచామని చెప్పుకొచ్చారు ఇంకా 20 అంబులెన్స్ అందుబాటులో ఉంచాము కరెంటు సమస్యలు లేకుండా 200 జనరేటర్లు సిద్ధం చేసుకుంటున్నామని కేటీఆర్ అన్నారు.

- వివరాలు 2లో



### రామప్పలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో

# పరిశీలించిన కలెక్టర్

- వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నిఏర్పాట్లు పూర్తిచేసి కార్యక్రమం విజయవంతంగా సాగే విధంగా అధికారులు కృషి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు. బుధవారం ములుగు జిల్లావెంకటాపూర్

- 2లో

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**-నృత్యాలతో అలరించిన ప్రీస్కూల్ చిన్నారులు -ఆడ పిల్లల తల్లి తండ్రులకు ఘన స్వాగతం**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి.**

ఐదేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా పక్షం కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలంటే జిల్లాలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళికబద్ధంగా లబ్ధిదారులకు అందాల్సిన సేవలు సకాలంలో అందించాలని, లోపపోషణ లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.

- వివరాలు 2లో

## రామప్పలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుగుతున్న పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించే ప్రపంచసుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీ మణులు హైదరాబాద్ నుండి ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తో సుందరీకరించి,గ్రీనరీ పెంచాలని,స్వాగత ఏర్పాట్లు, కాకతీయుల కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరిపోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చారిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధిసంస్థ అధికారులు, పురావస్తుశాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు,షో,బోట్ ఈవెంట్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

**జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు.**

ఆడ పిల్లలకు జన్మ నిచ్చిన ఐదుగురు చిన్నారులను వారి తల్లి తండ్రులకు తివాచి పరచి ఘనంగా స్వాగతించి కలెక్టర్ ఆధ్వర్యంలో సన్మానించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాల్ని నిర్వహించారు, ప్రీస్కూల్ పూర్తిచేసుకున్న చిన్నారులకు కాన్వోకేషన్ తదితర కార్యక్రమాలు, సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆరుగురు లబ్ధిదారులకు పోస్టాఫీసు పాస్ పుస్తకాలను అందచేయడం జరిగింది.

**సాంస్కృతిక కార్యక్రమాలు.**

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి చిన్నారులు అంగన్వాడి కేంద్రం, వివిధ రకాల పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఝాన్సి లక్ష్మీ బాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆయుష్ వైద్యులు డాక్టర్ మహేందర్, జిల్లా న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సరళ, సిడీపీఓ లు విశ్వజ, స్వరూప, స్వాతి, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ టీ సుమలత, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వి.వెంకట్రాం, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్ ఐసీడీఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి):** సిపిఐ రఘునాథపల్లి గ్రామ మహాసభ జరిగింది ఈ మహాసభకు అధ్యక్షులు బిర్రు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా కావటి యాదగిరి సిపిఐ మండల కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారం మీకు వచ్చినంక ప్రజలపై అధిక భారం మోపుతుడు పెట్రోల్ ధర డీజిల్ ధర గ్యాస్ ధర పెంచి ప్రజలపై ప్రజలపై భారాలేస్తుంది ఈరోజు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు పోగాకు ధర 5 వేల నుండి పదివేల వరకు కొనడం జరుగుతుంది గత సంవత్సరం 10 నుండి 15000 కొనడం జరిగింది ఈ సంవత్సరం పొగా రైతులను ఏ పారాస్తులు నిలువు దోపిడీ చేస్తుంద్రులు వెంటనే పొగాకు 15 వేల నుండి 20 వేల వరకు కొనుగోలు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే వరి ధాన్యానికి ఒక్క కింటాలుకు 2500 కొనుగోలు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని మాట్లాడడం జరిగింది సిపిఐ రఘునాథపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా సులుగు రమేష్ సహాయ కార్యదర్శిగా బిర్రు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పేర్ని ఐలయ్య, కూరాకుల రాములు, అరూరి గాలయ, వెంకటయ్య, బుచ్చయ్య, మల్లయ్య, మరి కుక్కల సంతోష్, నాగరాజు రమేష్, ఐలయ్య, లక్ష్మయ్య, రామ నర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు అన్ని ఏర్పాటు చేస్తున్నాం

తెలంగాణలో చరిత్రలోనే ఇది అతి పెద్ద బహిరంగ సభ కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు కేసీఆర్ ను చూసేందుకు ఆయన మాటలు వినేందుకు పెద్ద ఎత్తున జనం వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు సూర్యపేట జిల్లా నుంచి వర్ధన్నపేట నుంచి ఎడ్లబండ్ల మీద సభకి వస్తున్నారు, ఉద్యమ స్ఫూర్తి చాటుతున్నారు రెండు వేల మంది వాలంటీర్లు పెడుతున్నాము. నాలల దగ్గర వాలంటీర్లు పెడుతున్నాము ప్రభుత్వం కూడా సహకరిస్తుంది మా ఏర్పాట్లు మేము చేసుకుంటున్నాము సాయంత్రం నాలుగు గంటలకు కేసీఆర్ సభ వేదికకు చేరుకుంటారు ఉదయము జండాలు ఎగరవేసి సభలకు బయలుదేరుతారు ఇప్పటివరకు యంత్రాంగం సహకరిస్తుంది ఇది ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న ఇది కాదని కేటీఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగెడ మహేందర్, ఎల్లూరి స్వామి, తంగెడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, తంగెడ శాలిని,శ్రీపతి రమాదేవి, మేకలస్వప్న, కడారి రాజు, గొల్ల మహేందర్,



గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మైపాల్ రెడ్డి గొడిశాల వినయ్ గౌడ్, జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదర్, గొడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య, మదన్ మోహన్ రావు, సాతూరి చంద్రమౌళి, వేముల సమ్మయ్య, వేముల శ్రీనివాస్, కోరే రాజుకుమార్, దేవేందర్రావు, ప్రహల్లారావు, బాబురావు, దుకిరే రాజేశ్వరరావు, శివాజీ, సతీష్, హింగే రాజేశ్వరరావు, హింగే భాస్కర్, అంబాల రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్, ఉట్కూరి కార్తీక్, పాటి భగవాన్ గౌడ్, నవీన్ రావు, వంగ సతీష్, కిరణ్ గౌడ్, కొంగ ప్రవీణ్, డెంగు రమేష్, బొంకూరి కార్తీక్, నవీన్, సందెల నరేష్, అనిల్, మురళి, మహిళా నాయకులు మునిగడప లావణ్య, బొంకూరి రజిత, తంగెడ అనిత, మేరీ ,కృష్ణవేణి, భాగ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకుర్తి బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ పీఎస్ఆర్ కాంగ్రెస్ లో చేరిక

**తొర్రూరు, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి )**

పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు గురువారం గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ కీలక నేతల సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల ఆధ్వర్యంలో తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో 20 సంవత్సరాలు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన పార్టీలో కొనసాగి తన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో మరియు ప్రజలకు అధికార పార్టీలో ఉండి సేవలు అందించాలని ధృడసంకల్పంతో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. పాలకుర్తి నియోజకవర్గం లో సేవ చేయాలనే దృడసంకల్పంతో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు 40 ఏళ్ల రాజకీయ చాణక్యుని ఓడించి భారీ మెజారిటీతో గెలిచిన వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చేవారు పార్టీలో లేకపోవడం ఏ కాకుండా పక్క వారిపై చాడీలు చెబుతూ నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడిపోయేందుకు ఝాన్సీ రెడ్డిలకు చెడ్డ పేరు తీసుకువచ్చే నేతలే ఉండడం వల్ల ఝాన్సీ రెడ్డి మేడం అందరిని పక్కనపెట్టి అభివృద్ధి కోసం తాపత్రయపడి నన్ను పార్టీలోకి ఆహ్వానించడం నేను ఆ పార్టీలో చేరి పార్టీకి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో వైద్య సేవలు విద్యాసేవలు అందించడమే కాకుండా ఉత్సవ్ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందున్నాడని తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును పార్టీలో చేర్చుకుంటే తొర్రూరు ప్రాంతమే కాకుండా నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పదంలో నడిపిస్తారని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఈ విషయంపై డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును వివరణ కోరగా 20 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలోనే ఉండి అంతే



కాకుండా దయాకర్ రావు తో 18 సంవత్సరాల మీ ప్రయాణంలో ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అడగగా ప్రాంత అభివృద్ధి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికార పార్టీలో ఉంటేనే ఇవి జరుగుతాయని నమ్మి సేవ చేయాలని వచ్చిన ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలకు సలహాలు సూచనలు ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పార్టీలో చేరుతున్నానని తెలిపారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం..

- భూ భారతి చట్టంపై రైతులందరు అవగాహన కలిగి ఉండాలి...
- ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం...
- భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలి..
- వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది..
- రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి.

ఆ విదంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..

**పర్వతగిరి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)**

భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం రోజు పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ రైతు వేదిక లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్, సంధ్యారాణి తో కలిసి కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. రైతు అవగాహన సదస్సుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే నాగరాజు ని రైతులు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టాలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా



రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయల చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ, ఎమ్మార్వో, ఎంపీడీఓ, డిసివో, పాక్స్ చైర్మన్ మనోజ్ కుమార్, గొర్రె దేవేందర్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువార్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురంఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** భూపాలపల్లి నియోజవర్గంలోని వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు గారు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీం-ర్వదించారు గణపురం మండలం కేంద్రానికి చెందిన తాళ్లపల్లి యాదగిరి మనుమరాలు వివాహ వేడుకలు హాజరయ్యారు. 42

## యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరి తీయాలి..

**-బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** జమ్ము కాశ్మీర్ పహల్గం లో అమర్నాథ్ యాత్రికులపై దాడి చేసి చంపి, గాయపరిచిన ఉగ్రవాదులను ఉరితీయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కూర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధంతోపాటు యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, పూర్ణచందర్, చెలుమల్ల ప్రవీణ్, సోమ దామోదర్, జన్నె పవన్, హరిలాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన తెలంగాణ ఉద్యోగుల కమిటీ సభ్యులు



**ములుగు జిల్లా ప్రతినిదిఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా కమిటి సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకరను కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం,శాలువాతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర జేఏసి అధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలు,భవిష్యత్ కార్యాచరణలో భాగంగా దశలవారీగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉద్యోగుల పట్ల ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జేఏసి చైర్మన్ పోలు రాజు,కో కన్వీనర్ వేం యాకూబ్ రెడ్డి,కో చైర్మన్లు జి. ఆదిరెడ్డి,మహమ్మద్ సర్వర్ అహ్మద్,వైస్ చైర్మన్ మక్బూల్ పాషా,డిప్యూటీ కన్వీనర్ మేడి చైతన్య, సెక్రెటరీ ఎనగందుల సునీత, చంద్రశేఖర్,టి.ప్రదీప్,ఎస్. అనిల్ కుమార్,శ్రీవాణి,జి. రమాదేవి,దిలీప్ కుమార్,వి. ఉదయ్ కుమార్ రెడ్డి,జేఏసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. 44

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**చిట్యాలఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** దక్షిణ కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల రాజు అజయ్ రవీందర్ రాజేష్ ప్రవీణ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ నిరుద్యోగ యువతకు స్ఫూర్తిదాయకం

**-హెచ్ ఎమ్ దేసు సతీష్ కుమార్**

**జూనియర్ లెక్చరర్ కు ఘన సన్మానం**



**గణపురం ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ, తన కృషి, పట్టుదలతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించిన వేణవంక సత్యనారాయణ నిరుద్యోగ యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని హెచ్ ఎమ్ దేసు సతీష్ కుమార్ అన్నారు. సత్యనారాయణ జూనియర్ లెక్చరర్‌గా మెదక్ జిల్లాలో తన కొత్త ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన సందర్భంగా బుధవారం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం సతీష్ కుమార్ మాట్లాడుతూ వేణవంక సత్యనారాయణ తన విధులను నిర్వర్తిస్తూనే, టీజీపీఎస్సీ పరీక్షలకు కఠినంగా సన్నద్ధమై ఈ ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించారని, ఆయన విజయం మా పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సత్యనారాయణ విజయం గణపురం ప్రాంతంలోని యువతకు ఆదర్శంగా నిలిచాని, ఆయన కొత్త పాత్రలో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్యనారాయణను శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నాలను అందజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ, తన విజయానికి పాఠశాల సహకారం, సహ ఉపాధ్యాయుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల మద్దతు మరచిపోలేనిదని, నేను ఈ విజయాన్ని నా తల్లిదండ్రులకు, గురువులకు, స్నేహితులకు అంకితం చేస్తున్నానని ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. డీఎస్వో బర్ల స్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, తిరుపతి, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సదానందం, పీడీ సరిత పాల్గొన్నారు. 37

## రైతుల భవిష్యత్ కు భూ భారతి చట్టం దిక్సూచి: గజ్జెల రమేష్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టం రైతుల కోసం ఒక చారిత్రాత్మక అడుగు అని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ తెలిపారు. ఈ చట్టం ద్వారా రైతులు తమ భూములపై సంపూర్ణ హక్కును పొందే అవకాశం కలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. భూమిపై ఖచ్చితమైన హక్కులు, భద్రత, పారదర్శకత కల్పించడం భూభారతి ముఖ్య ఉద్దేశ్యం. ఇది రైతులకు కేవలం భూమి రికార్డుల పరిరక్షణ మాత్రమే కాదు, వారి ఆర్థిక స్థిరత్వానికి మూలస్తంభం కూడా అవుతోంది అని రమేష్ తెలిపారు. రైతులు భూమిపై ఆధారంగా రుణాలు పొందడం, భూ వివాదాల పరిష్కారం వేగవంతం కావడం, భూముల ప్రామాణికత పెరగడం వంటి అంశాలు ఈ చట్టం ద్వారా సాధ్యమవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ప్రతి రైతుకు ఈ చట్టం ప్రయోజనాలు చేరేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, భవిష్యత్ తరాలకు భద్రమైన భూమిని అందించాలనే దృష్టితో భూ భారతి వంటి చట్టాలను ముందుకు తీసుకురావడం అవసరమని గజ్జెల రమేష్ పేర్కొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ హసన్ పర్తి లో బీజేపీ క్యాండిల్ ర్యాలీ



**హసన్ పర్తి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 27 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రంగా స్పందించిన భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల కేంద్రం లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించింది. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరులకు నివాళులు అర్పించే ఉద్దేశంతో హసన్ పర్తి మెయిన్ సెంటర్ వద్ద బుధవారం సాయంత్రం ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి మన దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు మన నివాళి. వారి త్యాగాలు వృథా కావు. మనం జాతీయ ఐక్యతతో,శాంతియుతంగా, దేశభక్తితో వారి స్ఫూర్తిని నిలుపుకోవాలి. ఉగ్రవాదాన్ని తుదముట్టించే శక్తి మన ప్రజల ఐక్యతలో ఉంది అన్నారు. బీజేపీ హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, పలువురు పార్టీ నాయకులు, మండల కార్యకర్తలు,మహిళా మోర్చా, యువమోర్చా సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు, యువత, సంఘ సేవకులు చేతుల్లో క్యాండిల్స్ పట్టుకొని అమరులకు శ్రద్ధాంజలి అర్పించారు.

# సల్లంగా చూడు గంగమ్మ తల్లి

**-రంగశాయిపేటలో ఘనంగా గంగమ్మ బోనాల జాతర -భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద ప్రతిష్టించిన శ్రీ గంగమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను బుధవారం గంగపుత్ర కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు , అలంకరణలు జేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్థానిక గంగపుత్ర సంఘం భవనం వద్ద నుండి భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఆడబిడ్డలు బోనాలు నెత్తిన పెట్టుకొని రంగశాయిపేట పుర వీదులగుండా బేస్తం చెరువు వద్ద నెలకొన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. చల్లగా చూడు గంగమ్మ తల్లి అని వేడుకున్నారు. శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ బాణసంచా వెలుగుల్లో అంగరంగ వైభవంగా బోనాల జాతర జరుపుకున్నారు. గంగపుత్రుల కుల వృత్తి అయిన చేపలు పట్టే వలను బోనాలపై వేసి చేసిన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, ఈదురు అరుణ విక్టర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, గంగపుత్ర సంఘం బాధ్యులు బైరి రామేశ్వర్, ఎలుగు వెంకటేశ్వర్లు, ఎలుగు దుర్గేశ్ (టీచర్), సింగారపు సారయ్య, రావులపెల్లి లింగమూర్తి, ఎలుగు ఉపేందర్, పాకాల విజయ్ కుమార్, పాకాల పద్మ, బైరి రాజమణి, ఎలుగు రాంచందర్, బైరి మహేందర్, ఎలుగు శ్రీనివాసు, ఎలుగు సాంబేశం, ఎలుగు సంతోష్ (బాచి), దామెర వేంకటేశ్వర్లు, జీజుల రాజేష్, పాకాల వెంకటస్వామి, ఎలుగు చందర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో పర్యటించిన డిప్యూటీ డెమో అనిల్ కుమార్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ నగరంలోని రామన్నపేట అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ప్రోగ్రాంలో పర్యటించి ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించినారు. అనంతం ము ఇమినైజేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగినది. ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, చర్మ వ్యాధులు మొదలగు వాటిపై తీసుకో వలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగినది అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల వయసు వచ్చువరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరినారు. ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపి నారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యా లను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టి జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి ప్రయత్నం చేయాలని కోరినారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు నర్మద, ఆరోగ్య కార్యకర్త సులోచన, ఆశా కార్యకర్త సోనీ, అంగన్వాడి కార్యకర్త స్వరూప మొదలగువారు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్యనింపిన పోరుయాత్ర

**-వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీఎమ్ దేవానందం**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**
..డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా మూడో రోజు మల్లారం, రుసూల్ పల్లి,ధర్మారం,చంటయ్య పల్లి,కొత్తకొండ గ్రామాలలో, కొత్తకొండ శ్రీ వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళల చైతన్య ర్యాలీలు నిర్వహించారు. బుధవారం ఉదయం 6 గంటలకు వీరభద్ర వాకర్స్ కొత్తకొండ గ్రామంలో ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ యాత్రలో ఏపీఎం దేవానందం మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడవలసినదిగా మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇల్లు అభివృద్ధికి గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకనాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి చదువుకునే విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగాలు చేసుకొనేటువంటి యువత వరకు విస్తరించి బానిసలుగా మార్చి తల్లిదండ్రులకు ఇటు సమాజానికి విధ్వంసకర శక్తులుగా తయారుచేస్తున్నది. కడుపునిండా కనిపెంచిన తల్లిదండ్రులు, పిల్లలకు జ్ఞాన బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు నిత్యం వారిని పరిశీలిస్తూ జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. పోలీసులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వీరభద్ర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గాజుల సతీష్, పిడిశెట్టి కనకయ్య, కొండ్ర రాజమౌళి , అనంతుల సత్యనారాయణ, గుంటి సదానందం, యాటపోలు శ్రీనివాస్, కొక్కరకొండ రాజు,మారెడ్డి తిరుపతిరెడ్డి, సదానందం, రాజు, పూదరి రవీందర్, మాడిశెట్టి కుమారస్వామి, కంకల సురేష్ , దూడల కనకయ్య, కంచరి వెంకటేశ్వర్లు ,కవ్వ లక్ష్మారెడ్డి,డ్యాగల సారయ్య,చెప్యాల ప్రకాష్,ఏదులాపురం తిరుపతి, గాండ్ల పద్మ,కోడూరి శ్రీదేవి,జయక్క, ఉప్పుల కుమారస్వామి, రేణుకుంట్ల భిక్షపతి,సీసీ సదానందం,షబానా,హైమవతి,వేముల జగదీష్, ఎర్రకార్తిక్,మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి,పోషంపల్లి రాజిరెడ్డి,గుండ తిరుపతి, ఒద్దుల సంపత్, నాగిళ్ళ చందర్, నాగిళ్ల సారయ్య, పాతపెల్లి సంపత్,చింత రాజు,బొక్క దావీదు,కొంకట మంజుల ,బొక్కపద్మ,పరశురామ్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# నిషేధిత అంబర్ ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు



**నర్సంపేట, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
ఎటువంటి అనుమతి లేకుండా పొగాకు ఉత్పత్తులను అక్రమంగా కలిగి ఉండటం మరియు రవాణా చేయడం గురించి విశ్వసనీయ సమాచారం మేరకు,నర్సంపేటలోని అంగడి సెంటర్లో ఆటోతో ఉన్న ఒక వ్యక్తిని మేము పట్టుకుని రూ. 1,15,000/- పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఎస్సై రవి, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..

**-తిమ్మాపురం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయిని విజయ**



**సంగెం,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిమ్మాపురం ఎంపీపీఎస్ పాఠశాల నందు చివరి రోజు అయిన రిజల్ట్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు సాయిని విజయ మాట్లాడుతూ..పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఎంతో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు ఇది ప్రభుత్వ పాఠశాల అనే చిన్న చూపు అనే భావనను విడనాడాలని ప్రవేటు పాఠశాలకు ఫీజులు,డొనేషన్లు అంటూ ఎంతో ఖర్చు పెట్టి వాళ్ళు చూపే మెరుగులకు మోసపోవద్దని తల్లిదండ్రులకు ఆమె సూచిం చారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారని తెలపడం జరిగింది. ఉపాధ్యాయ బృందం కొక్కుల వేణుగోపాల్ రావు, తాటికొండ కిషోర్ విద్యార్థుల తల్లిదండ్రులు రాజు యాకయ్య , కవిత, శోభ, అనుష పాల్గొన్నారు.



# తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలి

**-అకాల వర్షాలకి తగు జాగ్రత్తలు తీసుకోవాలి**
**-నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**
**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :**
లింగాల ఘనపూర్ మండలం లోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్ , మండల తహసీల్దార్ రవీందర్, ఐకేపీ నిర్వాహకులు , సిబ్బందిపాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మొండ్రాయి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిదండ్రులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి, డాక్టర్ స్నేహలత, పంచాయతీ కార్యదర్శి మదు, ఏఎన్ఎం కళ్యాణి, చైతన్య, అంగన్వాడీ టీచర్లు ఎం. డి. తహరబీ, రజిత, హెల్పర్లు కొండమ్మ, ఉపేంద్ర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ జంక్షన్ లలో నీడ తెరల ఏర్పాటు

**- వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో ఏర్పాటు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**



బల్దియా పరిధిలోని ప్రధాన కూడళ్లలోని సిగ్నల్ జంక్షన్ లలో కమిషనర్ ఆదేశం మేరకు నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో సిగ్నల్ జంక్షన్ లు గల ప్రాంతాల్లో సిగ్నల్ పడినపుడు వాహనదారులు గ్రీన్ సిగ్నల్ వచ్చేవరకు వేచి ఉండాల్సి వస్తుందని, వేసవి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తాత్కాలిక ఉపశమనం కోసం బల్దియా పరిధి హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్లు ఐన అదాలత్ జంక్షన్, పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్, అశోక జంక్షన్, ములుగు రోడ్ జంక్షన్, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ లోని కాశిబుగ్గ, పోచమ్మ మైదానం జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు. తద్వారా వాహనదారులకు ఎండ కలగకుండా ఉపశమనం ఉంటుందని పేర్కొన్నారు.

## పంటలకు రక్షణగా గ్రామ సింహాలు శునకాలతో పహారా కాస్తున్న రైతులు

**-కోతుల సమస్య పరిష్కరించాలని రైతుల విన్నపం**



**వర్ధన్నపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఇల్లంద , కట్ర్యాల గ్రామంలో కోతుల బెడద రైతుల పాలిట శాపంగా మారింది. కోతుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామ శివారులోని డీ ఫ్లోరైడ్ వాటర్ ప్రాజెక్టు నిర్వహణలో లేకపోవడంతో పడాకు బడి కోతులకు ఆవాసంగా మారింది. దీంతో కోతులు అక్కడే బసచేస్తూ చుట్టుపక్కల ఉన్న మామిడి, మొక్కజొన్న, కూరగాయలు పంట చేల మీద పడి ధ్వంసం చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు స్థానిక రైతులు కుక్కలతో పహారకాస్తు రోజంతా పంట పొలాల వద్ద ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలుమార్లు కోతులు తమపై దాడికి దిగతూ గాయపరుస్తున్నాయని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న కోతుల సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు... 4

## ముదిరాజ్ ఆత్మగౌరవ పాదయాత్ర



**గణపురం ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రలో ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలంగాణ ఆరాధ్య దైవలు శ్రీ మేడారం సమ్మక్కసారాలమ్మలను దర్శించుకొను ఈ నెల 18 శుక్రవారం రోజునా ముదిరాజ్ ల పట్ల జరుగుతున్న వివక్ష విద్య ఉద్యోగ ఉపాధి ఆర్థిక సామజిక రంగాలలో ప్రభుత్వం చూపుతున్న వైఖరికి బి సి – డి నుండి బి సి ఏ కు మారుస్తానని హామీ నెరవేర్చక పోవడం పట్ల నిరసన తెలుపుతూ "తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ ముదిరాజ్ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభం చేశారు. బుధవారం వారి పాదయాత్రకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ సంఘీభావం తెలుపుతూ మండు వేసవిలో వారి పాదయాత్రను చూసి కళ్ళు చెమ్మగిల్లయాని వారు అన్నారు పాదచారుల ఆరోగ్యంపై క్షేమ సమాచారిని అడిగి తెలుసుకున్నామని ఆకుల సుభాష్ తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి

**-తహసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మాతా శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న (పౌష్టికాహారం) పోషకాహారాలను గర్భవతులు, బాలింతలు పిల్లలు కిషోర బాలికలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యపంమైన జీవితాన్ని పెంపొందించుకోవాలని రాయపర్తి మండలం తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపర్తి మండలం లోని గ్రామాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమము లో భాగంగా పోషణ జాతర ను రాయపర్తి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలలో పేదల ఆరోగ్యం కోసం గర్భిణీ బాలింతలు ,కిశోర బాలికలు 0 సున్నా నుండి 06 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తున్నదని ఇదే కాకుండా పాలు ,గుడ్లు ఆకుకూరలు అందించి ఆరోగ్యప్రదమైన సమాజము కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నందున పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యపరంగా ఉండాలని కోరారు. పిల్లలను అందత్వ నివారణ, రక్తహీనత లాంటి వ్యాధుల కోసం సరియైన పోషకాహారాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత నివారణకు పౌష్టికఆహారం తీసుకోవాలని ఏపీఎం కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏపిఎం కిరణ్ కుమార్ సిడిపిఓ డెబోరా సూపర్వైజర్ విజయలక్ష్మి, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడి కార్యకర్తలు తల్లులు గర్భవతులు ఆరు సంవత్సరాల లోపు బాలలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు. 3

## దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలి..

**-దేశ ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక ఉగ్రదాడి..**
**ఉగ్రదాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి.**
**దాడిలో మృతి చెందిన యాత్రికుల కోసం కొవ్వొత్తుల ర్యాలీ.**

**పరకాల, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** జమ్ము కాశ్మీర్ పహల్గం లో అమర్నాథ్ యాత్రికులపై దాడి చేసి చంపి, గాయపరిచిన ఉగ్రవాదులను శిక్షించాలని బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధంతోపాటు యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. కాళి ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశ ఐకమత్యాన్ని చూసి జీవించుకోలేక ఉగ్రవాదులు దాడులకు తెగ పడుతున్నారని వీరిని ఉపేక్షించకుండా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక భారతదేశం నుండి కాకుండా ప్రపంచ నాలుగు మూలల నుండి అమర్నాథ్ యాత్రకు వచ్చిన భక్తులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. వేరే దేశాల్లో దాడి చేస్తే భారతదేశంలోని కొంతమంది నిరసన చేస్తారని, మన దేశ పౌరులపై ఉగ్రవాదులు దాడి చేస్తే ఇప్పటివరకు ఎవరు కూడా ఖండించకపోవడం బాధాకరమని అన్నారు. ఉగ్రవాదుల్ని బిజెపి ప్రభుత్వం ఏరి వేస్తుందని, యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదుల్ని నరేంద్ర మోడీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని గుర్తు చేశారు. భారతదేశ ఐకమత్యాన్ని కాపాడేందుకు నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అప్పుడప్పుడు ఇలాంటి ఉగ్ర మూకలు హిందువులపై దాడి చేస్తున్నారని ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యాత్రికుల ఆత్మ శాంతించాలని కోరుతూ పరకాల పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, మాజీ కౌన్సిలర్ కొలను పాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, వెనిశెట్టి శారద, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న, మార్త బిక్షపతి, బండి రవి, కుక్కల విజయకుమార్, పాలకుర్తి తిరుపతి కానుగుల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన

**- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతాప్ రెడ్డి**




**నర్సంపేట,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** నిన్నటి రోజున జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన – మాజీ ఎంపీ ప్రొ%--% అజ్మీరా సీతారాం నాయక్, బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ....జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ఈ దాడిలో పలువురు మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం. ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాదులు. ఇస్లామిక్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్ర దాడులకు పాల్పడడం విచారకరం. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఈ ఘటనకు కారణమైన ఏ ఒక్కరిని శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం వదిలిపెట్టదు. ఈ మారణ హోమానికి సమాధానం చెప్పి తీరుతుంది. ఏ ఒక్క తీవ్రవాది కూడా ప్రాణాలతో మిగిలి ఉండరు. అని ముక్తకంఠంతో ఖండించారు. ఇకపై భారత్ పై కన్ను వేయాలన్న శత్రువుల గుండెల్లో మరియు ఉగ్రముఖ వెన్నులో వణుకు పుట్టే విధంగా ప్రతికారాం తీసుకుంటుందని. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా వెళుతున్నాం కాబట్టి ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం ఉంది పది నిమిషాలు సిద్ధాంతాన్ని పక్క పెడితే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ అనే దేశం నామరూపాలు లేకుండా భారతదేశ హిందువులు చేయగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వద్దేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ మోర్చా జిల్లా నాయకులు యువమోర్చా వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రజతోత్సవ సభను విజయవంతం చేయండి: తీగల దయాకర్



**దేవరుప్పుల ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ నేతలు బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. ఏప్రిల్ 27న ఎలుకతుర్తిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, నాయకులు గండి పెల్లి యకన్న, కృష్ణమూర్తి, యువజన నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులున్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం



**పర్వతగిరి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ చెనమాల పుష్ప – నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టిన ఆడబిడ్డ చెనమాల పుష్ప – నర్సయ్య దంపతులకు బట్టలు పెట్టి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు. పేదవాని ఇంట్లో భోజనం చేయడం మాకెంతో ఆనందందళిత బిడ్డ చెనమాల పుష్ప – నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే తో పాటు అధికారులు మాలాంటి పేద వాళ్ళ ఇంట్లో భోజనం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అల్లూరి కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు... 13

## ఆరోగ్యకార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన డిఎం అండ్ హెచ్ ఓ




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాలోని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అన్ని ఆరోగ్య సూచికలపై ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్వోలు లు, వైద్య అధికారులతో బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ కే.మల్లికార్జున్ రావు వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్నిపిహెచ్సీ లలో 100 శాతం ఇమ్యునైజేషన్ సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంఓ లకు కఠినమైన సూచనలు ఇచ్చారు. శశక్త్ పోర్టల్‌లో అభా ఐడి లింకేజీ 100 శాతం చేయాలని, గర్భస్రావ రేటును తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులలో డెలివరీలను తగ్గించాలని, జనాభా ప్రకారం ఏఎన్ఎం లకు ఏఎన్సి లక్ష్యాలు నిర్దేశించాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ డెలివరీలు ఎక్కువగా ఉన్న పిహెచ్సి లు వీటి యొక్క పూర్తి డేటాను కలిగి ఉండాలని ఇమ్యునైజేషన్ సెషన్ల డేటాను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు యు విన్, ఎంసిహెచ్ కిట్ పోర్టల్ లలో అప్‌లోడ్ చేయాలని ఆన్‌లైన్ పోర్టల్‌లలో అన్ని ఆరోగ్య సూచికల డేటాను నమోదు చేయడం తప్పనిసరని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ల శాతం మరియు 3వ, 4వ చెకప్ ల ఫాలోఅప్ లు పెరిగేటట్లు చూడాలని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను మంచి స్థాయి లో ఉంచడానికి అన్ని సూచికలలో పనితీరును మెరుగు పరుచుకోవాలని పేలవమైన పనితీరు గల పిహెచ్‌సీల ను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను సందర్శించే రోగుల పట్ల మర్యాదగా ఉండవ లెనని, పీహెచ్సీ లలో డెలివరీలను మెరుగుపరచాలని, ఇవి ప్రభుత్వ డెలివరీల శాతం కూడా మెరుగుపరుస్తాయని, ఒక వారంలోపు అవసరమైన అన్ని పత్రాలను సేకరిం చడం ద్వారా పిహెచ్సి స్థాయిలో ఎండిఆర్ లేదా సిడిఆర్ కోసం సమగ్ర సమీక్ష నిర్వహించబడాలని తెలిపారు. సమీక్షలో భాగంగా పాము కాటు, కుక్క కాటు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సహాయం కోసం సూచించే పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ గుంజల రాజి రెడ్డి కుమారుడు విజయ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బుధవారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయకు, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు , లేతకుల రంగారెడ్డిఎలా మంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొ న్నారు. 7

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిద్దాం

ప్రజాపాలనలో భాగస్వాములవుదాం

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే వదిలేది లేదు

తొర్రూరు మండల ముఖ్యనాయకుల సమీక్షలో ఎమ్మెల్యే యశస్విని, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ



**తొర్రూరు ,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** ప్రతి ప్రభుత్వ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందిద్దామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో తొర్రూరు మండల ముఖ్య నాయకులతో సమావేశమయ్యి తొర్రూర్ మండల, పట్టణ అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులకు అన్యాయం జరగొద్దన్నారు. పార్టీ పరమైన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని మన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అలాగే, తొర్రూర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను వివరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే ప్రతి కార్యకర్తకు పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీకి ద్రోహం చేసే వారికి కఠినంగా ఎదురు తిరుగుతామన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు చైతన్యవంతులు అని, ఎవరు ఏంటో ప్రజలకు తెలుసని, ప్రతిపక్షాలను ఎవరు పట్టించుకోవడం లేదన్నారుఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి ని మనమంతా ప్రజలకు చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, యువజన విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలి వెళ్దాం

**25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం.**

**క్లస్టర్ ఇంచార్జి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్.**



**రాయపర్తి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతోరజతోత్సవ సభకి జన సమీకరణ కోసం సమావేశం నిర్వహించి, వాల్ పోస్టర్ లను గోడలకు అతికించిన క్లస్టర్ ఇంచార్జి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్.గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, మండల రైతు కమిటీ అధ్యక్షులు పరుపెల్లి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి పార్టీ యువజన నాయకులు చిలువేరు సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**-తాగునీటి పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు**






**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 డివిజన్ రంగశాయిపేట లోని గడి మైసమ్మ సెంటర్లో గత కొద్ది నెలలుగా పైప్ లైన్ లీకేజీ కారణంగా త్రాగునీరు వృధాగా పోతుంది. దీనిపై 'ప్రజాజ్యోతి' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడం జరిగింది. ఆలస్యంగానైన ఇట్టి కథనాలకు స్పందించిన మున్సిపల్ అధికారులు బుధవారం పైపులైను లీకేజీ కి మరమ్మత్తు చేపట్టారు. వీలైనంత తొందరగా లీకేజీని అరికట్టి త్రాగునీటి వృధాను అరికడతామని మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు. వృధాగా పోతున్న తాగునీటి సమస్యపై 'ప్రజాజ్యోతి' దినపత్రికలో కథనాలు ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన దినపత్రిక విలేఖరికి, యాజమాన్యానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పహల్గహమ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన మాజీ సైనికుడు నన్నెబాయిన రమేష్‌యాదవ్




**చెన్నారావుపేట ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిని మాజీ సైనికుడు నన్నెబొయిన రమేష్‌యాదవ్ ఖండించారు.. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్య భారత ప్రజల సమైక్యతను దెబ్బ తీయలేవని ఆయన అన్నారు.. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాద సంస్థల పైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మ కు శాంతి చేకూరాలని వారి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ సైనికుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి**
**రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**
**మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**



**గణపురం ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి రైతులకు సూచించారు. బుధవారం సాయంత్రం గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్ ,జంగుపల్లిగొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటసివిల్ సప్లై డిఎం రాములుత హసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, వ్యవసాయ శాఖ ఏవో ఐలయ్య పిఎసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగి నేని బాబురావు, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, సూర్యనేని సంపత్ రావు, పోశాల మహేష్ గౌడ్, ఒధాకర్ పాల్గొన్నారు. 38

## ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



**తొర్రూరు,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
తొర్రూర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. తొర్రూర్ లో నూతన కోర్టుల ఏర్పాటుకు, కోర్టు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన సహకారాన్ని కోరారు. అదే విధంగా తొర్రూర్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు వల్లపు కొమిరెల్లి విగ్రహ ప్రతిష్టాపన గురించి కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ప్రెసిడెంట్అయిలినేని ముకుందారావు, సెక్రటరీ మైలపాక అశోక్, వైస్.ప్రెసిడెంట్ ఆర్కే ఘణపురం, ఈ సీ మెంబర్ బాషిపంగు వెంకటేశ్వర్లు సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూదన్, కలువకొలను ప్రవీణ్ రాజు, వీరదాసు వెంకటరత్నం, పులిగిల్ల బిక్షపతి తదితరులు పాల్గొని తొర్రూర్ కోర్టుకు ప్రభుత్వం నుండి అందాల్సిన తోడ్పాటును గుర్తు చేశారు.

## నాడు ఐపీస్ - నేడు 'ఐఏఎస్

**రాయపర్తి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి (గ్రామానికి)ప్రాంతానికి చెందిన వ్యవసాయ ఏరువాక ప్రోగ్రాం శాస్త్రవేత్త. రావుల ఉమారెడ్డి–లక్ష్మిల తనయుడు రావుల జయసింహా రెడ్డి ఐఏఎస్ పట్టుదల తో చదివి మొదటి ప్రయత్నంలో సివిల్స్ లో ఐపీస్ గా ఎంపికై తాను ఐఏఎస్ కావాలనే లక్ష్యం తో మరల సివిల్స్ పరీక్షలు వ్రాసి ఐఏఎస్ గా ఎంపికై తన కలను సాకారం చేసుకున్నాడు. ఉమా రెడ్డి స్వంత గ్రామమైన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జయసింహా రెడ్డి యొక్క బంధువులు అయినా తాత, అమ్మమ్మ లు పాల్వాయి రవీందర్ రెడ్డి, శ్రీలత లు సంతోషం వ్యక్తం చేశారు. జయసింహారెడ్డి ఐఏఎస్ గా ఎంపిక కావడం పట్ల రాయపర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ములుగు జిల్లాకు మంచి పేరు తేవాలి

**-చదువుతో పాటు సేవా భావం కలిగి ఉండాలి**
**-సేవాభావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు**
**-ప్రతి ఒక్కరూ మంచితనం నేర్చుకోవాలి**
**-ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం**
**-హాజరైన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**
ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవచేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ పరీక్షా ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని ములుగు జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు మొదటిస్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యంకాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కాఊనీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని,తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని,హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపాలని సూచించారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని,ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలపడానికి కలెక్టర్,విద్యా శాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయం అని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడం తోపాటు సన్మాన కార్యక్రమాన్ని,పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఆయా కళాశాలల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. 2

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి ,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెగొండా ప్రశాంత్ చేల్లెలుశ్రీరీష–వెంకటేశ్వర్లు ల వివాహ మహోత్సవం, రెడ్డిపాలెం గ్రామంలోని ప్రముఖ కన్వెన్షన్ హాలో జరగగా,ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు,శుభాకాంక్షలు తెలిపిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్. మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు– ఎండి మహమూద్ మండల యూత్ నాయకులు సంతోష్, ఎండీ. రియాజ్,మధు, బక్కతట్ల రాజశేకర్,మచ్చ సచిన్,శ్రీను,రంజిత్, ఆనంద్,నగేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకాశ్మీర్ పెహల్గం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**బిజెపి మండల అధ్యక్షులు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తాలో పాకిస్థాన్ జెండాను దగ్ధం చేసిన బిజెపి నాయకులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొనిజమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పెహల్గంలో నిన్న పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తు కొవ్వతుల ర్యాలీ తో నిరసనగా తెలిపి అమరులైన హిందూ బిడ్డలకు నివాళులు అర్పించడం జరిగింది పాకిస్థాన్ జెండాను దగ్ధం చేశారు. సభ్య సమాజం ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తోంది అని, ఇది పనికిమాలిన చర్యగా సమాజం చూస్తోంది అని, పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ లో పాకిస్థాన్ నిప్పులు పోస్తోంది అని,భారత్ ను దెబ్బతీయాలని పాక్ చూస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకున్నట్లే అని పాకిస్థాన్ మా సహనాన్ని పరీక్షిస్తుంది అని,ఈ ఘటనకు ప్రతీకారం ఉగ్రముకల చివేనని ఈ సందర్భంగా తెలియజేశారు 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్ లో భాగమేనని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు చాటి చెప్పారు కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది. అలాంటి చోట ఉగ్రవాదుల దాడి చేయడం అమానుష చర్య అని భారత సహనాన్ని పరీక్షిస్తే పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదు అని, భారత ప్రజలను ఈ ఘటన గాయపరిచింది అని, ఈ దారుణమైన చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని, న్యాయం ముందు నిలబెట్టి శిక్షిస్తామని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇప్పటికే ప్రకటించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 30 మంది అమాయక ప్రజలు మృతికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి ఎల్కతుర్తి మండల పక్షాన తెలుపుతున్నాము అని అన్నారు.

## మిర్చి రైతులకు రాళ్ల వర్షం కారణంగా తీవ్ర నష్టం



**వాజేడు,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండలంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన రాళ్ళ వర్షం కారణంగా చింతూరు గ్రామపంచాయతీలోని ఆర్లగుడెం, చింతూరు, లక్ష్మీపురం గ్రామాల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి పంటను నష్టపోయిన రైతులు అట్టం. కోటేశ్వరరావు 5ఎకరాలు, గడ్డం. రమేశ్ 4 ఎకరాలు, అట్టం గోపి 2ఎకరాలు, అట్టం. శ్రీకాంత్ 3ఎకరాలు, అట్టం. అశోక్ 2 ఎకరాలు, గుండెబోయిన ఆనందరావు 1ఎకరం, గుండెబోయిన నాగరాజు 2 ఎకరాలలో మిర్చి పంటను నష్టపోయారు. ఒక్కో రైతు 2 నుండి 5 ఎకరాల పంటను వేసి రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు నష్టపోవడం జరిగిందని, అట్టి మిరప కాయలను అమ్మే స్థితిలో లేక పూర్తిగా నష్టపోయామని రైతులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల రైతులు తమ మిర్చి పంటకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

# భూభారతి చట్టం రైతుల పాలిట వరం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చి ఒదన్నారు. వర్ధన్నపేట పట్టణ పరిధిలోని ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి తో కలిసి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పాల్గొని రైతుల సందేహాలు నివృత్తి చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించు కుంటు న్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరిం చడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తు లను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు 19లక్షల 2వేల 204 రూపాయల విలువ చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైన సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# హై టెన్షన్ లో ఏజెన్సీ ప్రాంతం

**-కర్రెగుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు**
**-గుట్టపై మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఉన్నట్లు సమాచారం**
**-కొనసాగుతున్న చర్చ్ఆపరేషన్**



**వెంకటాపురం,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం గత మూడు రోజుల నుండి ఏజెన్సీలో హై టెన్షన్ కొనసాగుతోంది. భారీగా భద్రతా బలగాలు మోహరించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వెంకటాపురం మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చత్తీస్గడ్- వెంకటాపురం మండల సరిహద్దు ప్రాంతం మావోయిస్టుల కంచుకోట కర్రెగుట్టలను తెలంగాణ-చత్తీస్గడ్ రెండు రాష్ట్రాల భద్రతా బలగాలు చుట్టుముట్టి చర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టి ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గుట్టలపై మావోయిస్టు అగ్ర నేత హిడ్మాతో పాటు సుమారు 2000 మంది మావోయిస్టులు ఉన్నారన్న విశ్వాసనీయ సమాచారం మేరకు వేల సంఖ్యలో పోలీసులు 72 గంటల నుండి కూంబింగ్ నిర్వహిస్తున్నారు. 280 కిలోమీటర్ల వైశాల్యం ఉన్న గుట్ట పైకి బాంబుస్క్వాడ్,డాగ్ స్క్వాడ్,డ్రోన్ కెమెరాలతో మావోయిస్టుల కోసం గాలిస్తున్నారు. గుట్ట పైకి ఆహారం,నీరు,మందులు,జనం వెళ్లకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు.బుధవారం వెంకటాపురం కస్తూర్బా స్కూల్ గ్రౌండ్ లో రెండు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యాయి. హెలిపాడ్ కు 200 మీటర్ల దూరం నుండి పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి ఆ వైపు ఎవరు వెళ్లకుండా కట్టడి చేశారు. మీడియాను సైతం అనుమతించలేదు. మావోయిస్టులు కొద్ది రోజుల క్రితం కర్రెగుట్టల పైకి ఆదివాసులు ఎవరూ రావద్దని,తమ రక్షణ కోసం గుట్టమీద బాంబులను ఏర్పాటు చేశామని,వచ్చి ప్రాణాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆప్రకటలతో కర్రెగుట ప్రాంతంలోకి మావోయిస్టులు చేరి ఉంటారని భావించిన పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పకడ్బందీ వ్యూహంతో కర్రెగుట్టలను చుట్టూ ముట్టి చర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టింది .బహుశా ఈ ప్రాంతంలో ఇదే పెద్ద ఆపరేషన్ అని వెంకటాపురం మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ లీగల్ సెల్ అడ్వైజర్ లెక్కలంట్ల సృజన్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించి తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు రఘునాథపల్లి మండలం నుండి బీఆర్ఎస్ నేతలు, యూత్ నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీలో వణుకు పుడుతుందని అన్నారు. కనీవిని ఎరగని రీతిలో ఈసభ జరగబోతు ందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు, 420 హామీలను ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం

**-భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం -అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**వాజేడు, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** రైతుల భూములకు సంబంధించిన పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని, ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతిని రూపొందించారని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోని ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, అసైన్మెంట్, సాదా బైనమాలు, పాస్ పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని, ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని, ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని, భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని, తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి సర్దార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఇతర శాఖల అధికారులు, రైతులు, ప్రజలు, పాల్గొన్నారు.

# మే-20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్**




**భూపాలపల్లి టౌన్, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** మే-20వ తేదీన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్అన్నారు బుధవారం రోజున కొమురయ్య భవన్లో సమావేశం జరిగింది,ఈ సందర్భంగా క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని అన్నారు,కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసమే కార్మిక చట్టాలను కుదించాలని ఆరోపించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ పతనం ప్రారంభమైందని అన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు..ఏఐటీయూసీ నాయకులు లెగిసెట్టి మల్లయ్య,ఛౌతు కమలాకర్, పసునూరి మహేష్, శేఖర్ తోపాటు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం



**చిట్యాలఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి సన్మానించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువును అభ్యసించి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయాల పాలైన బాలిక



**చిట్యాలఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** మండలంలోని జడల్ పేట ( గాంధీనగర్ ) గ్రామంలో కుక్కల దాడిలో చిన్నారి బాలికకు గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం బుధవారం తెల్లవారుజామున రత్నం రమేష్ కూతురు నైలేశా ఇంటిముందు ఆడుకుంటుండగా అక్కడే ఉన్న వీధి కుక్కలు మూడు చిన్నారిని వెంటాడి తీవ్రంగా గాయపరిచాయని అన్నారు. బాలిక నైనిశా మెడ చుట్టూ వీపుపై గాయలవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు తరలించారు చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

# కేంద్ర ప్రభుత్వ తప్పిదం వల్లనే జమ్మూకాశ్మీర్ లో ఉగ్రదాడి

## కేంద్ర హెూం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి




**జనగామ (కొడకండ్ల), ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :**
జమ్మూ కాశ్మీర్ లొ జరిగిన ఉగ్రవాద దాడి కేంద్ర ప్రభుత్వ తప్పిదమని కేంద్ర హెూం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల పట్టణ శాఖ అధ్యక్షుడు మసురం రవీందర్, అధికారప్రతినిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగాని నాగరాజు అన్నారు . బుధవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి ఉగ్రవాద దాడి తర్వాత మాత్రమే చర్యలు చేపట్టే విధానం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ముందస్తు సమాచారాన్ని ఉపయోగించి ప్రజల రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రహసనంగా అభివర్ణించిన నాగరాజు, జాతీయ భద్రతపై రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నించడం తగదని అన్నారు. దేశ భద్రతపై ఉగ్రవాదులతోటి రాజీ లేని పోరాటం చేసి ప్రజల మాన ప్రాణాలకు భద్రత కల్పించిన ప్రభుత్వం ఒక్కకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని వారన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా వ్యవహరించడం సహించదగినది కాదన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో కేంద్ర హెూం శాఖ విఫలం అయిందని అమితాషా వెంటనే హెూం శాఖ మంత్రి పదవి కి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యాదర్శి ధర్మారపు బిక్షపతి, కప్పల రంగయ్య గౌడ్, బోదాసు నర్సింహా పాల్గొన్నారు.

# బల్దియా ఆధ్వర్యంలో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2025

**-బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**-మే1 నుండి 31 వరకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ**

**-బాడ్మింటన్ జూడో క్యారమ్స్ చెస్ టేబుల్ టెన్నిస్ యోగ క్రీడాంశాల్లో శిక్షణ**

**-ఈ నెల 25-28 లోగా దరఖాస్తు చేసుకోండి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2025 ను నిర్వహిస్తున్నట్లు బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం యందు మే 1వ తేదీ నుండి 31 వం-కు బాడ్మింటన్, జూడో, క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, యోగ వంటి 6 క్రీడాంశాల్లో పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 4- 10వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారమ్‌తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ జతచేసి ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గం.లోగా జీ డబ్ల్యూఎంసి ఇండోర్ స్టేడియంలో అందజేయాలని పేర్కొన్నారు. వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు-2025 ముగిసిన అనంతరం విజేతలందరికీ మెడల్స్/సర్టిఫికెట్లు ప్రధానం చేయడంతో పాటు క్రీడల్లో పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేస్తామని తెలిపారు. వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు-2025 వివిధ క్రీడలు %ఱ% గేమ్‌లలో ఉత్తమ అర్హత కలిగిన కోచ్‌లు/సీనియర్ ప్లేయర్స్ మరియు అసోసియేషన్ సభ్యులచే నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని బల్దియా పరిధి లోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 9701999688, 9652482644, 8978012072 నెంబర్ లలో సంప్రదించాలని కమిషనర్ కోరారు.

# వికలాంగులకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి

**-వీహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమౌళి మహాజన్**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలకేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి,గ్రామ కార్య దర్శి గుగ్గిళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచోజు చంద్రమౌళి మహాజన్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాం గులకు రూ. 8 వేల రూపాయల పెన్షన్ ఇస్తాం. ఇతర సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అమలు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు బానోతు భద్రయ్య నాయక్ ఆధ్యక్షతన వికలాంగుల హక్కుల చైతన్య సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో పెన్షన్ పెంపు డిమాండ్ లను సాధించుకోవడం కోసం ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయిం చుకోవడం కోసం జరిగే పోరాటంలో వికలాంగుల ఉద్య మంలో భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ భద్రయ్య నాయక్, జిల్లా కార్యదర్శి సామ అప్పి రెడ్డి,ఎమ్మార్పీఎస్ గోవింద రావుపేట మండల అధ్యక్షుడు ఎనగ ందుల మొగిలి,ఇర్సవడ్ల రజిత,నర్ర శివ ప్రసాద్,సింగారపు కృష్ణం రాజు ,కందుల ప్రేమ లతారెడ్డి,నరాల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల భూ హక్కులను కాపాడే చట్టం

**భూ భారతి.దేశానికే దిక్సూచి**

**-స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో. భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు
రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దనేది ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందన్నారు క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ధీర్ఘకాలికి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహద పడుతుందన్నారు.
రైతులకు తమ భూముల విషయంలో అభద్రతా భావానికి తావులేకుండా మున్ముందు. ప్రతీ గ్రామం లోని భూముల వివరాలన్నీ ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కుడా భద్రపరచడం జరుగుతుందన్నారు
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మార్చోడు రాంబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డివో గంగా రాం , తహసీల్దార్ ఎండీ మోసిన్ ముస్తాబా రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. 22

# జిమ్ కోచ్ లకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**
నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు, ఎస్పీ రూపేష్ పర్యవేక్షణలో బుధవారం నగరంలోని ములుగు రోడ్డులో గల వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్లో జిమ్ కోచ్ లకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వరంగల్, హన్మకొండ పట్టణ పరిధిలోని జిమ్ ఓనర్స్ మరియు కోచ్‌లకు మాదకద్రవ్యాలు మరియు సింథటిక్ ఇంజేక్షన్స్, స్టెరాయిడ్స్ కు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ పీఎస్ డిఎస్పి సైదులు మాట్లాడుతూ ఎవరైనా స్టెరాయిడ్స్ ఉపయోగిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిమ్‌ల రికార్డుల నిర్వహణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల కొనుగోలు, అమ్మకం, రవాణా, వాడకంపై మరియు స్టెరాయిడ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఈ సదస్సులో వివరించారు. కస్టమర్ల ఫోన్ నంబర్లు, ఆధార్ కార్డుల సేకరణ, జిమ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని, అందులో భాగంగానే నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు నార్కోటిక్స్ బ్యూరో కఠిన చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. దీనిని నిరోధించడం ప్రతీ పౌరుడి బాధ్యత. మన రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరు కలసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి మరియు డ్రగ్స్ కి సంభందించిన అమ్మకాలు, కొనుగోలు, త్రాగే వారి వివరాలు తెలిసినచో, టోల్ ఫ్రీ నంబర్: 1908, టీజీ ఏ ఎన్ బి కంట్రోల్ రూమ్ నంబర్: 8712671111 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని అన్నారు. ఈ సమావేశంలో నార్కోటిక్ పీఎస్ డీఎస్పీ కె. సైదులు, ఇన్స్పెక్టర్ బి రవిందర్ గారు, మట్టేవాడ ఇన్స్పెక్టర్ టి గోపి, నార్కోటిక్ పీఎస్ ఎస్సై రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా... మెడ్ వెస్ట్ సంస్థ

**-ప్రభుత్వం బడుల బలోపేతం అనే నినాదంతో మిడ్వెస్ట్ లిమిటెడ్.**



**కేసముద్రం ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పేద, బలహీన వర్గాలైన పిల్లలకు సరైన సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలలో ఇక్కట్లు పడుతున్న సందర్భాలలో తమవంతుగా పాఠశాలల సౌకర్యాల కల్పనలో మేమున్నామంటూ ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలకు 35 డ్యూయర్ డెస్క్ బెంచీలు మరియు అధునాతనమైన 3 కంప్యూటర్లకు మొత్తం 2,92,500 విలువగల అధునాతన సదుపాయాలను అర్పణపల్లి మెడ్వెస్ట్ గ్రానైట్ వారు దాతృత్వం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిడివెస్ట్ లిమిటెడ్ అకౌంటెంట్ మల్లయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమాజ భాగస్వామ్యం చాలా కీలకమని అలాంటి భాగస్వామ్యంలో తమ వంతు కృషిగా ఈ పేద పిల్లలకు అధునాతనమైన సదుపాయాలు కల్పించడం మా సంస్థ అదృష్టమని పేర్కొన్నారు. అలాగే పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించుకుని దేశానికి భవిష్యత్తులో తగిన ఆర్థిక సంపద సృష్టించే విధంగా తయారు కావాలని, ఇలాంటి సదుపాయాలు భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో ఎదిగి ప్రభుత్వ పాఠశాల కృషికి సహకారం చేసే విధంగా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడిడ్వెస్ట్ లిమిటెడ్ సంస్థ వినయేందర్ రెడ్డి గారు, అకౌంటెంట్ మల్లయ్య గారు, హెచ్ఆర్ నవీన్ గారు మరియు ఉప్పరపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ రెడ్డి గారు, ఎం.పీ.పీ ఎస్ హెచ్.ఎం.నెహ్రూ గారు ఉపాధ్యాయులు,సురేష్ దురేష్,రవీందర్, సూర్యనారాయణ, చింతనూరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ముగిసిన సాయి ప్రకాష్ అంత్యక్రియలు



**వెంకటాపురం,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన యువకుడు గత వారం రోజుల క్రితం అదృశ్యమై దుండగుల చేతిలో హత్యకు గురైన చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు చిడెం సాయి ప్రకాష్ మృతదేహం బుధవారం సొంత గ్రామానికి చేరింది.సాయి మృతదేహన్ని ఇంటికి తీసుకువచ్చారన్న వార్త తెలిసి చు ట్టాలు,బంధువులు, స్నేహితులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కదసారిగా సాయి ప్రకాష్ ను చూడడానికి వచ్చి కన్నీరు మున్నేరుగా విలపించారు.సుమారు 4,5 గంటల మధ్య ప్రారంభమైన అంతిమయాత్రలో మండల ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శవయాత్రలో సాయి ప్రకాష్ ఫ్లెక్సీ ఫోటోలతో ప్రదర్శిస్తూ సాయిని హత్య చేసిన హంతకులను ఉరితీయాలంటూ నినాదాలు చేశారు. స్వచ్ఛందంగా మండల ప్రజలు,ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు నీటి సమస్య

### ఇక ప్రజల సమస్య ఎవరికి చెప్పుకోవాలి

**-మిషన్ భగీరథ సార్లు కాంచెం నీళ్లు ఇప్పండి**




**వర్ధన్నపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ఐసిడిఎస్ కార్యాలయం, అగ్నిమాపక కార్యాలయం, వ్యవసాయ అధికారి ఏ డి ఏ కార్యాలయం, ఎస్ టి ఓ ఆఫీస్, మండల సమైక్య ఆఫీస్, మండల పరిషత్ ఆఫీస్ చుట్టు పక్కల ఆఫీసులలో వాటర్ లేక ఇబ్బందు లకు పడుతున్నామని అధికారులు ఆరోపించారు. ఐసిడిఎస్ ఆఫీసులో పనిచేస్తున్న సేప్రాసి బకెట్లతో ఆఫీసులకు నీళ్లు మోస్తున్నాడు. ఎండాకాలం వచ్చిందంటే ప్రభుత్వ ఆఫీసులలో నీళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి చుక్కనీరు దొరకక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. బాత్రూం , టాయిలెట్స్ రూములలో కనీస వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ప్రభుత్వ కార్యాలయాలకు పైప్లైన్ వేసి వాటర్ సప్లై అందించి ప్రభుత్వం వాటర్ సమస్యను తీర్చాలని కార్యాలయ అధికారులు కోరారు...

**– మున్సిపల్ కమిషనర్ను వివరణ అడగగా –**

వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు మీరు కనీస వాటర్ సౌకర్యం కల్పించాలి అని, ప్రజా జ్యోతి పత్రిక విలేకరి కమిషనర్ను అడగగా మా ఆఫీస్ పరిస్థితి అంతకంటే దయనీయంగా ఉంది. వాటర్ రాక సంపు నుండి వాడుకుంటున్నాము. వాటర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాము అని అన్నారు...

## వాగ్దేవి కళాశాలలో ఘనంగా ప్రేరణ -2025

**-స్టేట్ లెవెల్ ఎంబిఏ స్టూడెంట్స్ మీట్**




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** నగరంలోని బొల్లికుంట వాగ్దేవి విద్యాసంస్థల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో బుధవారం స్టేట్ లెవెల్ ఎంబీఏ స్టూడెంట్ మీట్ (ప్రేరణ -2025) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు ప్రేరణ 2025 ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ డీన్ సిడిసి ప్రొఫెసర్ పి వరలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ విగ్నేష్ (అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ఎఫ్ అండ్ ఎ సైట్ లీడ్, వరంగల్ జెన్పాక్ట్) మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు దాని ప్రాముఖ్యత గురించి వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ ఎస్ఎస్వీఎన్ శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా అనేక రకాలైన నైపుణ్యతలను అభివృద్ధి చేసుకొని సంఘానికి ఉపయోగపడేవారుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ వాణి దేవి మరియు ఎంబీఏ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి ఇంద్రసేనారెడ్డి మరియు హెచ్ఓడి డాక్టర్ వై భాస్కరరావు మరియు డాక్టర్ పి శివశంకర్ పాల్గొన్నారు.ప్రేరణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ బి ఐ బ్యాంక్ వరంగల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గంశ్యాం సోలంకి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంబీఏ విద్యా విశిష్టతను ఉద్దేశిస్తూ ప్రసంగించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల మాట్లాడుతూ పాఠ్య ప్రణాళికలను అనుసరిస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తూ విద్యార్థులు మేనేజ్మెంట్ రంగంలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వై భాస్కరరావు అధ్యక్షత వహించగా, వాగ్దేవి కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కే ప్రకాష్, డాక్టర్ ముస్తాక్ అహ్మద్ మరియు వైస్ ప్రిన్సిపల్ టి తిరుపతిరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ ఆర్, డిష్ క్విజ్ మరియు యంగ్ మేనేజర్ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ ప్రేరణ 2025 కన్వీనర్ గా డాక్టర్ ఎం స్రవంతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం మురళి, డాక్టర్ జి. సరోజ,డా. ఎం సరిత, డా. సి. హెచ్ భార్గవి, డా. పి దీప్తి, డా. కే రాధిక, డా. కే వేణు, జి ముక్తేశ్వర్, డా. దీప శ్రీ, రజిత మరియు వివిధ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గాం ఘటన దుర్మార్గపు చర్య!

**భీమదేవరపల్లి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** జమ్ము కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి చాలా బాధాకరమని బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదులు జరిపిన నరమేధానికి 27 మంది మృతి చెందడమే కాక పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారనిఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని సాధారణ పౌరులను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గపు చర్య అని దుయ్యబట్టారు.బైసరన్ వ్యాలిని సందర్శించడానికి పర్యాటకులను టార్గెట్ చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అల్లరిమూకలను మట్టుపెట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం నెలకొన్న తరుణంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెహల్గామ్ లో జరిగిన దారుణ మారణ కాండను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కేంద్రంగా నిరసన ర్యాలీ తీయడం, అంబేద్కర్ చౌరస్తా యందు కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, , దుర్గా సింగ్, పులుగు కరుణాకర్, ముంజల నారాయణ జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, మూల రాము, ఒడేటి బిక్షపతి,నాయకులు గుండేటి శ్రీధర్,దొంగల వేణు, మేకల రాజు,బొజ్జపురి పృథ్వీరాజ్, సుంచు రాంబాబు, కంకల సదానందం, సిద్ధమల్ల రమేష్,దొంగల రాణా ప్రతాప్, బైరి సదానందం, చిదురాల రమేష్,లక్కిరెడ్డి మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్,ముద్దసాని వీరన్న, కాలేరు వికాస్, గద్ద రాజేందర్, మాడుగుల అజిత్,అలుగు భాస్కర్, రమేష్ పాల్గొన్నారుసాయి,బైరి సదానందం. బొజ్జపురి పృథ్వీరాజ్. అలుగు భాస్కర్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి డాక్టర్ సీతక్క.



**కొత్తగూడ ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండలంపోలారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారి ప్రథమ పుత్రుడు రాకేష్ వర్మ వివాహం రష్మిక తో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క. మండలంలోని ఓటాయి కాంగ్రెస్ పార్టీ కుటుంబం కు చెందిన కోడెం మహేందర్ వారి కుమారుడు అఖిల్ వర్మ వివాహం సౌమ్య తో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క. కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బానోతు రూప్ సింగ్. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. సుంకర బోయిన మొగిలి బ్లాక్ అధ్యక్షులు. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ మాజీ.బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. కే ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు వల్లపు రంజిత్ , బోయినేని ప్రశాంత్ రెడ్డి .సిరిగిరి సురేష్. ఎస్సై సయ్యద్ పాషా మాజీ కో ఆప్షన్ ముఖ్య అతిథులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరసవడ్ల వెంకన్న ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్. బానోతు విజయ రూప్ సింగ్ మాజీ ఎంపీపీ కొత్తగూడ. జాడి వెంకటేశ్వర్లు గంగారం , ఈసం రమా సురేష్ మాజీ జెడ్పిటిసి గంగారం. పెండకట్ల యాకయ్య ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ పాషా టీపీసీసీ నెంబర్. పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల తీరుపై మండిపడ్డ నెక్కొండ మండల బిజెపి అధ్యక్షుడు

**నెక్కొండఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** దక్షిణ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదుల తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షులు నాయిని అనూష అశోక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదులు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చేస్తున్న దాడులు అత్యంత హేయమైన చర్యలుఆయన పేర్కొన్నారు. వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభు త్వం చేస్తున్న చర్యలను ఆయన సమర్థించారు. దేశ భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల చర్యలను ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. 00

# హిందువులపై మారణకాండను హిందుస్థాన్ సహించదు

- పహల్గామ్ దాడులను మరువం
- ప్రతీకారం తీర్చుకుంటాం.. ఇది తథ్యం
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- కొవ్వొత్తుల ర్యాలీ, శాంతి ప్రదర్శన



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి దేశ హృదయాన్ని కలిచివేసింది. మానవత్వం లేని మృగాలు చేసిన ఒక పిరికిపందల చర్య, పర్యాటకులపై జరిగిన ఈ అమానుష దాడిలో 27 మంది హిందువులు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం దురదృష్టకరం, బాధాకరం. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వారి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద ఘటనను తీవ్రంగా ఖండించారు. బుధవారం సాయంత్రం నగరంలోని వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి పాపయ్యపేట చమన్ వరకు మౌనంగా చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీ ప్రతిఒక్కరిని చలించిపోయేలా చేసింది. ఈ శాంతి ప్రదర్శనలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ఇలాంటి పిరికిపందల దాడులతో భారత్‌ను భయపెట్టలనుకోవడం కుదరదు అని అన్నారు. మోదీ సర్కార్ ఎప్పటికీ కవ్వింపు చర్యలను సహించదు. దేశ భద్రతపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అమాయక ప్రాణం వెనుక న్యాయం నిలబడే వరకు కేంద్ర ప్రభుత్వం నిద్రపోదు. తప్పకుండా మూల్యాన్ని చెల్లించుకోవాల్సిందే అన్నారు. ఇది కేవలం దాడి కాదు, ఇది మానవత్వాన్ని చీల్చే ప్రయత్నం. దేశం మొత్తంగా ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఇలాంటి ఘటనలపై ఏ ఒక్క భారతీయుడు కూడా ఊరుకోదని గంట రవికుమార్ వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ లో రాజకీయంగా, ఆర్థికంగా అస్థిరత ఉన్నప్పటికీ, ఆ దేశం తమ అంతర్గత వైఫల్యాలను ధ్వంసకాండాలుగా మారుస్తూ భారత్ పై కుట్రలు చేస్తున్నది. కానీ భారత్ సహనం, శక్తి, సంఘీభావం కలగలిసిన దేశం. ఈ దేశ పౌరుల మీద దాడి జరిగితే నిశ్శబ్దంగా ఉండే దేశం కాదు. ఇప్పటికే పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అతలాకుతలం అయింది. ఇక ఇప్పుడు మళ్ళీ దాడులతో రెచ్చగొట్టి తమ పతనాన్ని తామే కోరి తెచ్చుకుంటున్నట్లు అన్నారు. ఈ దేశంలోని కొంతమంది ముస్లింలు కూడా ఈ దాడుల విషయంలో మౌనంగా ఉండడం సరైనది కాదు. సేవ్ పాలస్తిన అన్న మేధావులు ఈరోజు మౌనంగా ఉండటంతో వారు అంతర్గత ఉగ్రవాదులుగా మారారు. అలాంటి వాళ్ళను కూడా గుర్తించి, వాళ్లకు బుద్ధి చెప్పి తీరుతామని అన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఐక్యంగా నిలవాలని ఈ ర్యాలీ గళం విప్పింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# మోడల్ కాలేజ్ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు సన్మానం



**చెన్నారావుపేట ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** అమీనాబాద్ మోడల్ కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను. ప్రత్యేకంగా కళాశాలకు ఆహ్వానించి శాలువాలతో తల్లిదండ్రులను మెడల్స్ తో విద్యార్థులను సత్కరించి ఇంకా రాబోయే రోజులలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉత్తమ స్థితికి చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ జ్యోతి తల్లిదండ్రులను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు పెండ్యాల అక్షయ (గ్రామం గురిజాల)బైపిసి సెకండియర్ సంబంధించిన విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 970 మార్కులు సాధించింది, మంచిక లక్ష్మీ ప్రసన్న 861 అదేవిధంగా ఎంపీసీ సెకండ్ ఇయర్ సంబంధించిన వేమునూరి కీర్తన (జల్లి (గ్రామం) 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించింది , బొల్లోజు రిషిత(తిమారాయిని పహాడ్)927సిఈసి సెకండియర్ విద్యార్థిని కొంకాల సౌమ్య ( జల్లి (గ్రామం) 837 మార్కులు , బాదావత్ మమత(సాదిరెడ్డిపల్లి) 699ఎంపీసీ ఫస్ట్ ఇయర్ గంధం హాసిని452/470 (జల్లి (గ్రామం)యుద్ధమారి అంజని బైపిసి ఫస్టియర్ 412/440జన్ను పూజిత ఫస్ట్ ఇయర్ 399/500 అదేవిధంగా పాఠశాల చివరి పని దినం సందర్భంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వారి ప్రగతి నివేదికలను అందజేయడం జరిగింది అదేవిధంగా వేసేవి సెలవులలో విద్యార్థులు ఏ రకంగా కొంత సమయాన్ని చదువుకు ఎలా కేటాయించాలి అనే విషయాన్ని ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా విచ్చేసిన తల్లిదండ్రులకు ఆటల పోటీలు కూడా నిర్వహించి బహుమతులను ప్రిన్సిపాల్ అందజేయడం జరిగింది. పాఠశాలలో ప్రిన్సిపల్ మరియు తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంగ్వేజ్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో లాంగ్వేజ్ టీచర్స్ రాము, మీనా కుమారి సూరిబాబు యాకయ్య నల్లతీగల, మౌలాల్ , సాయి బాబు మంజుల ,శంకర్ నాయక్ మరియు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.